విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

### విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటన

**అమరావతి,మార్చి 25 (చట్టం) న్యూస్** : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు పెంచకూడదని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ విద్యుత్ నియంత్రణ మం డలి కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదని తెలిపింది. 2026-27 డిస్కమ్‌ల లోడ్ 15,790 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తానని ముందుకు రావడంతో వినియోగదారులకు బిగ్ రిలీఫ్ దక్కింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రూ అప్ ఛార్జీల విధింపు కూడా నిలిపివేసినట్లు ఏపీఈఆర్‌సీ తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని కోటి 13 లక్షల మంది గృహ వినియోగదారులకు టారిఫ్ పెంపు నుంచి మినహాయింపు దక్కనుంది. ప్రభుత్వం వాణిజ్య వినియోగదారులకు ఊరట నిచ్చేలా యూనిట్ ధరను 12.25 రూపాయల నుంచి 9.95 రూపాయలకు తగ్గించింది. ఈ నిర్ణయం ద్వారా 2 లక్షల మంది వాణిజ్య వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది. అంతేకాదు.. కుటీర పరిశ్రమలకు లోడ్ పరిమితిని 10 హెచ్‌పీ నుంచి 20 హెచ్‌పీకి పెంచింది. రాష్ట్రంలోని 18 వేల మంది కుటీర పరిశ్రమల వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది.

సంపుటి : 14 ● సంచిక : 72 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi గురువారం 26 మార్చి 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

### నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత

### బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు



**హైదరాబాద్,మార్చి25 (చట్టం) న్యూస్** : అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి

మిగతా 2వ పేజీలో..

## ఒంటిమిట్టలో హారిద్ర ఘటనం

### పసుపు దంచే కార్యక్రమం ప్రారంభం




**కడప,మార్చి 25 (చట్టం) న్యూస్** : కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. పసుపు దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించాలని తితిదే అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రాములోరి కల్యాణానికి మంగళవారం హరిద్రా ఘటనం

మిగతా 2వ పేజీలో..

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

### ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన




**వాషింగ్టన్,మార్చి25 (చట్టం) న్యూస్** : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు

మిగతా 2వ పేజీలో..

# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

- మరిన్ని నౌకలు భారత్‌కు చేరుకునే అవకాశం
- పశ్చిమాసియా పరిస్థితులపై అఖిలపక్షంలో ప్రభుత్వం వివరణ
- సమస్య ఎదుర్కొనేందుకు ఉమ్మడిగా సాగాలని నిర్ణయం



**న్యూఢిల్లీ,మార్చి25(చట్టం) న్యూస్** : భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్లమెంటు భవనంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఒక గంటా 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి
కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝా తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్థవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

### రష్యా నుంచి భారీగా క్రూడాయిల్ కొనుగోళ్లు

**60 మిలియన్ బ్యారెళ్లు సేకరించినట్లు ప్రచారం**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురుకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. బ్రెంట్ క్రూడాయిల్ ధర భారీగా పెరిగింది. దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా

మిగతా 2వ పేజీలో..

## అరటి రైతులను ఆదుకోండి

- గిట్టుబాటు ధరలు కల్పించండి
- అరటి గెలలను వేసుకుని రైతులతో ర్యాలీ
- కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు యత్నం
- వైఎస్ షర్మిల డిమాండ్



**కడప,మార్చి 25 (చట్టం) న్యూస్** : అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

2లో..

## పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

### కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి

**టెహ్రాన్,మార్చి25: (చట్టం) న్యూస్** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో

మిగతా 2వ పేజీలో..

# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు
- దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా
- బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం
- పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం
- ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ మరోమారు ప్రకటన

**న్యూఢిల్లీ,మార్చి 25 (చట్టం) న్యూస్** : పైపులతో నేచురల్ గ్యాస్‌కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ ఇచ్చామని, నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్లెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత

మిగతా 2వ పేజీలో..

## ఐదు టవర్లుగా సెక్రెటేరియట్ ఐకానిక్ టవర్

- వేగంగా ఐదు టవర్ల నిర్మాణం పనులు
- పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



**అమరావతి,మార్చి25 (చట్టం) న్యూస్** : రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులంతా ఒకేచోట ఉండేలా సెక్రటేరియట్‌కు ఐకానిక్ టవర్ల డిజైన్ చేశామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. అత్యాధునిక డయాగ్రిడ్ టెక్నాలజీతో వీటి నిర్మాణం జరుగుతోందన్నారు. బుధవారం రాజధానిలో నిర్మిస్తున్న హెచ్‌ఓడీ టవర్ -3

మిగతా 2వ పేజీలో..

## విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

- భవిష్యత్‌పై స్పష్టత ఉండాల్సిందే
- యువత స్వశక్తితో ఎదగడానికి ప్రయత్నించాలి
- కుప్పం జాబ్ మేళాలో నారా భువనేశ్వరి




**చిత్తూరు,మార్చి 25 (చట్టం) న్యూస్** : విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు

మిగతా 2వ పేజీలో..

## ఒంటిమిట్టలో హరిద్ర ఘటనం

మొదటి పేజి తరువాయి..



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు. ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, డీఈ (ఎలక్ట్రికల్) సరస్వతి, పీఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

మొదటి పేజి తరువాయి..

విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

## ఐదు టవర్లుగా సెక్రటేరియట్ ఐకానికి టవర్

మొదటి పేజి తరువాయి..

కార్నర్ నోడ్ అమర్చే పనులకు మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో 4 నెలల పాటు ఈ పనులకు ఆటంకం కలిగిందని పేర్కొన్నారు. ఐకానిక్ భవనాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక్గ÷నాన్స్ మోడల్ ఇచ్చారని చెప్పారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా రాజధాని అమరావతికి ఖర్చు పెట్టడం లేదని పేర్కొన్నారు. అమరావతి సెల్ఫ్గ÷నాన్స్ సిటీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కొంతమంది అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. ప్రస్తుతం ఈ ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ పని చేస్తే.. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఐసీఎల్ ఎండీ శ్రీనివాస్‌తో పాటు ఇంజనీర్లు పాల్గొన్నారు.

## స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

మొదటి పేజి తరువాయి..

ఉండేందుకు కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రష్యా నుంచి భారీగా ముడి చమురును కొనుగోలు చేస్తోంది. తాజాగా రష్యా నుంచి 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్టు 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లోని బ్రెంట్ క్రూడాయిల్ ధర కంటే, బ్యారెల్‌కు 5-15 డాలర్లు అధికంగా చెల్లించి మరీ భారత రిఫైనరీలు ఈ కొనుగోళ్లు జరిపినట్టు సమాచారం. ఫిబ్రవరిలో రష్యా నుంచి కొనుగోలు చేసిన ముడి చమురుతో పోల్చుకుంటే ఈ కొనుగోళ్లు దాదాపు రెట్టింపు కావడం గమనార్హం. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసి ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో.. రష్యా క్రూడాయిల్‌పై అమెరికా ఆంక్షలు సడలించింది. దీంతోనే భారత్ ర్గి÷నైరీలు ఇంత భారీ స్థాయిలో కొనుగోళ్లు జరిపాయి. హోర్ముజ్ జలసంధి దగ్గర నౌకల ప్రయాణానికి అంతరాయం కొనసాగినంత కాలం రష్యా ముడి చమురుపై ఆంక్షల సడలింపును అమెరికా పొడిగించే అవకాశం కనిపిస్తోందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న ఇరాన్ చమురుపై కూడా అమెరికా ఆంక్షలు ఎత్తేసింది. ఆ చమురును కూడా భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్టు వార్తలు వచ్చాయి.

## ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర కూతిరి వివాహం

### హాజరై ఆశీర్వదించిన సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి



గుంటూరు,మార్చి 25 : గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి- కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

జగిత్యాల,మార్చి25 : కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న



అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించుకోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం

చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సహహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయ స్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# అరటి రైతులను ఆదుకోండి

మొదటి పేజి తరువాయి..

తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. పంట నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కడపకు వచ్చిన వైఎస్ షర్మిల రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యానులో అరటి గెలలు వేసుకొని ర్యాలీగా కడప కలెక్టరేట్ కు చేరుకున్నారు. పంట నష్టపోయిన అరటి రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడారు. నిన్న పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కసునూరు గ్రామంలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నానన్నారు. రైతులు తమ దఅష్టికి తెచ్చిన సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించడం జరిగిందన్నారు. అకాల వర్షానికి అరటి తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. మన రాష్ట్రంలో అరటి 70 నుంచి 80 లక్షల వరకు పండిస్తున్నారని తెలిపారు. 58 శాతం రాయలసీమ నుండి అరటి పండుతోందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లేక కొట్టుమిట్టాడుతున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను 26 వేల రూపాయలు పలికిన అరటి ఈరోజు 6 వేల రూపాయల కన్నా తక్కువగా పడిపోయిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రంలో బెస్ట్ క్వాలిటీ అరటి పంట సాగు అవుతుందని, ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేసుకుంటారన్న నమ్మకంతో రైతులు అరటి పంటను పండించారన్నారు. ప్రస్తుతం రేటు పడిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారన్నారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ లు లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయడంతోపాటు మార్కెటింగ్ సపోర్ట్ కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అరటికి కనీస గిట్టుబాటు ధర 12 వేల రూపాయలు కల్పించాలన్నారు. ధరల

స్థిరీకరణ నిధులను రైతుల మేలు కోసం ఉపయోగించాలన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని వైయస్ షర్మిలారెడ్డి అన్నారు. పులివెందుల అరటి రైతులతో కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ప్లాంట్ పూర్తిగా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. 2023లో పులివెందులలో ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ ప్రారంభించాలని చెప్పుకుంటున్నారన్నారు. ఆయన చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. అసలు నిజం ఏమిటంటే 2024 మార్చి 11న ఎన్నికల కోడ్ వచ్చే ముందు ప్రాసెసింగ్ ఎ÷-లాంట్ పనులు పూర్తిగా కాకపోయినా జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారన్నారు. ఏదైనా చెప్పితే అందులో నిజం ఉండాలన్నారు. కుటుంబ వ్యవహారాలు, ఆస్తులకు సంబంధించిన విషయం గురించి మా తల్లి విజయమ్మ ఎవరు మాట్లాడకండి అని చెప్పినా కూడా వైసిపి మాట్లాడుతుందని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తమ టార్గెట్ కానే కాదని, మీరు మమ్మును టార్గెట్ చేస్తూ మాట్లాడితే మేము టా÷-గ్గ÷ట్ చేస్తామని సవాలు చేశారు. వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదనివెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు. విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ లు ధ్రువ కుమార్ రెడ్డి, ఇర్ఫాన్, శివ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజరు సుశీల్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మాయాన అర్షమతుల్లా ఖాన్, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, పాలగిరి శివ, పార్టీ నాయకులు పాల్గన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

మొదటి పేజి తరువాయి..

కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింద్గి÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఒ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఒ, ఎక్షఅఒ, ఃఖఅఒ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇఃాక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

## దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

మొదటి పేజి తరువాయి..

శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి. మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశిరచిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్ నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.

## విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

మొదటి పేజి తరువాయి..

కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

## పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు

మొదటి పేజి తరువాయి..

ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

# దేవుడు సంతృప్తి పడితేనే మనం చల్లగా ఉంటాం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 25 చట్టం ప్రతినిధి :** రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళకళ లాడాన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం స్వామివారి దర్శనాలు సులభతరం చేసి, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి శ్రీ కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయ వారి ఆలయంలో శిలా విగ్రహముల వాయు ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు ...

ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలో బుధవారం శ్రీ కోదండ రామాలయం ధ్వజస్తంభ ప్రతిష్ట, విగ్రహ పునఃప్రతిష్ఠ మరియు శ్రీఅభయ ఆంజనేయవారి ఆలయంలో శిలా విగ్రహములు వాయు ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా



దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వేద పండితులు, ఆలయ పాలకవర్గం సభ్యులు మంత్రికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ పండితులు స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను మంత్రికి అందజేసి, మంత్రికి వేద ఆశీర్వవచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు మంత్రిని ఘనంగా సత్కరించారు. గోమాతలకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళకళలాడాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వివిధ శాఖలు అధికారులు, ఆలయ పాలకవర్గం సభ్యులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ఎక్కువ సంఖ్యలో భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

### గొప్ప ఉన్నత ఆశయాలు ఉన్న నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్

**ఆగిరిపల్లి:మార్చ:25 :** ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి. మాట్లాడుతూ దేశంలో దీర్ఘకాలం 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గా చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఆనాడు కేంద్రంలో వ్యవసాయ, కార్మిక, రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరనలు తెచ్చిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆనాడు కార్మికులకు పని గంటలు 8 గంటలుగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడని గుర్తుచేశారు. ఆనాడు అంటరాని తనం అస్పృశ్యతను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు చేపట్టిన జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఆనాడు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్ ను వదులుకొని మెరిట్ తో ఉన్నత చదువులు



చదివిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు.అంబేద్కర్ యొక్క ఆశయాలు ఆలోసనలు ముందుకు తీసుకెళ్లి ప్రభుత్వంలో అనేక సంస్కరణలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిగా నిలిచిన గొప్ప నాయకుడు జగజ్జీవన్ రామ్ అన్నారు. ఆయన ఆశయాలు ఆలోసనలు నెరవేరాలంటే దళితులంతా ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు.దళితులంతా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే ఆయన కల నెరవేరుతుందన్నారు.నేడు కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ ఆర్థిక పథకాలు అందిస్తుందని వాటిని అందరూ అందిపుచ్చుకోవాలని కోరారు.దళితులు వ్యాపారంలో ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల నుండి ఋణాలు అందించడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.దళితులు తలెత్తుకొని జీవించేలా ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప నాయకుడన్నారు.ఎస్,సి, సబ్ ప్లాన్ కు సహకరించిన తెలుగుదేశం పార్టీని మీరంతా ఎన్నడూ మర్చిపోకూడదని అండగా నిలవాలని తెలిపారు.విగ్రహం అంటే ఆయన ఆశయాలు ఆలోసనలు సంస్కరణలు మనకు స్ఫూర్తినిచ్చే దిక్సూచి అన్నారు. ఆయన ఆలోసన, ఆశయాలు నెరవేర్చినప్పుడే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. నియోజకవర్గములో నేనుండగా దళితులంతా తలెత్తుకొని జీవించేలా చేస్తానని పేర్కొన్నారు.ప్రతీ పేద వాడికి తలెత్తుకొని జీవించడానికి నియోజకవర్గ ములో నేను అమరావతిలో చంద్రబాబు ఉన్నారని అన్నారు. దళితుల అంటేనే ప్రేమ నమ్మకం, విశ్వాసానికి మారు పేరని పేర్కొన్నారు. మీ హక్కులు మీ వాటా మీకు ఇవ్వమని బ్యాంకులను ప్రశ్నించే విదంగా మీరంతా కలిసి మెలిసి పోరాడాలని అన్నారు. త్వరలో మీకు కల్యాణ మండపం నిర్మాణానికి కృషిచేస్తానని తెలిపారు. నియోజకవర్గ ములో ఏ ఒక్క పేదవాడికి ఏదైనా సమస్య వస్తే మీకు పెద్దపాలేరులా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు దళిత సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం





**బోయిన్ పల్లి మండలం / మార్చి 25 ,(చట్టం బ్యూరో) :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా,స్థానిక ఎంపీడీవో జయ శీల, ఎమ్మార్వో నారాయణ, ఎంపీ ఓ శ్రీధర్ ,గ్రామ సర్పంచ్ నల్లమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్, తదితరులు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య సమస్యలను నిపుణులైన వైద్యులతో పరీక్షించించుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందని, గ్రామస్థులు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన చికిత్సలు అందించారు. డా. సౌమ్య (స్త్రీల వైద్య నిపుణులు), డా. నసీమ (జనరల్ మెడిసిన్), డా. తేజస్విని (పిల్లల వైద్య నిపుణులు), నీలిమ (కంటి వైద్య నిపుణులు), డా. సాయి కళ్యాణ్ (ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు), డా. మౌనిక (దంత వైద్య నిపుణులు) తమ తమ విభాగాల్లో పీడియాట్రిక్ 38 గైనకాలజీ 7 ఆప్తమి ఆప్తాలమిక్ 33 జనరల్ మెడిసిన్ 60 డెంటల్ 28 ఆర్థోపెడిక్ 64 మందిని పరీక్షించి అవసరమైన ల్యాబ్ పరీక్షలు మరియు 181 మందికి మందులను అందజేశారు. అవసరమైన వైద్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆర్ కార్తీక్, సూపర్వైజర్ హేమలత అశోక్ ఫార్మసీ ఆఫీసర్ రాజ్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్ భాస్కర్, నర్సింగ్ ఆఫీసర్స్ మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి సమస్య తీర్చండి

**నార్పల మార్చి 25, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం నందు శోధన పల్లి, మంగపట్నం, నడిమి దొడ్డి, పలు గ్రామాల్లో త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది గురవుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు బావులలో నీరు ఇంకుడు పోవడంతో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఈ సమస్యపై అనేకసార్లు ఎంపీడీవో గారికి అర్జీలు రూపంలో, తెలియజేసిన ఎంపీడీవో గారు గ్రామాల తిరగకుండా సమస్య పరిష్కరించకుండా అర్జీలు మూలన పారేస్తూ, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించడం దారుణం, ఇప్పటికైనా ఎంపీడీవో గారు స్పందించి గ్రామాలలో త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని సిపిఐ పార్టీగా ఎంపీడీవో గారికి డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా సింగనమల శాసన సభ్యురాలు సాగుకు తాగుకు నీరు ఎటువంటి లోటు లేకుండా చూస్తానని వాగ్దానం చేసిన ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు వెంటనే, స్పందించి,నార్పల మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్యలు తీర్చాలని సిపిఐ పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం




లేని పక్షంలో మండల పరిషత్ కార్యాలయాన్ని గ్రామ ప్రజలకు ముట్టడిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చాపల రామాంజి .సుధాకర. రైతు సంఘం మండల కార్యదర్శి. లలితమ్మ .వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి. పెద్ద పెద్దయ్య. పెద్దక్క. నారాయణప్ప. సూరి .సంజీవరాయుడు . తదితరు పాల్గొనడం జరిగింది

# ఈ సేవ కేంద్రం వేములవాడలో ఏర్పాటు చేయాలి

### జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు, గురుజాల శ్రీధర్ విజ్ఞప్తి ;



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 26,(చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా కేంద్రమైనటువంటి సిరిసిల్ల, వేములవాడ అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంలో ఆన్లైన్ విభాగం ఎంతో కీలకంగా మారుతున్న సందర్భంలో మరి గవర్నమెంట్ కు సంబంధించిన ఈ సేవ కేంద్రం కేవలం సిరిసిల్ల పట్టణానికి పరిమితం అవడం వల్ల, ఇక్కడ ఉన్న వేములవాడ డివిజన్ ప్రజలకు టాక్సీలు, మరి యు ఇతర విభాగాలకు సంబంధించి అనేక సేవలు ఆన్లైన్ ద్వారానే ఉపయోగించుకునే పరిస్థితి ఉంటుంది కాబట్టి మరి ఇక్కడ వేములవాడ డివిజన్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రతి ఆన్లైన్ సేవలకు సిరిసిల్ల పట్టణానికి వెళ్లడమే కాకుండా, మరి ఇక్కడ ఉన్నటువంటి వేములవాడ ,సిరిసిల్ల ప్రైవేట్ మీసేవ కేంద్రాలు అడ్డు అదుపు లేకుండా వినియోగదారులపై విపరీతమైన చార్జీలు వసూలు చేస్తున్నారు. మీసేవ కేంద్రాలపై అధికారుల నియంత్రణ లేకపోవడం వల్ల వినియోగదారులపై విపరీతమైన భారం పడుతున్న వేళ, జిల్లా కలెక్టర్ అధికారి యంత్రాగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి వేములవాడ డివిజన్ కేంద్రంగా దినదినం అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణంలో ఈ ,సేవ కేంద్రం యుద్ధ ప్రాతిపదిక న ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ జిల్లా సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా అధికార యంత్రాంగానికి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బార్ కౌన్సిల్ సభ్యుడికి ఘన సన్మానం

### శాలువాతో సన్మానించిన న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మార్చి 26 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికై, తొలిసారిగా వేములవాడ బార్ అసోసియేషన్‌కు విచ్చేసిన జి కిరణ్ కుమార్ ను బుధవారం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి, రాజన్న చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం రెండవ రోజు స్వచ్ఛభారత్ క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మార్చి 26,( చట్టం బ్యూరో) :** స్థానిక రామడుగు మండలం మోతే గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల నాలుగవ యూనిట్ వాలంటీర్లు రెండవ రోజున గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ బాబి సహకారంతో గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపెయిన్ తో పాటుగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానాలు గ్రామస్తులకు తెలియజేసి, పర్యావరణ ఆవశ్యకతను, కాపాడుకోవాల్సిన బాధ్యతను వివరించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీధుల్లో ఉన్న పనికిరాని చెత్తాచెదారాన్ని తీసివేశారు. మధ్యాహ్నం పూట ఏర్పాటు చేసిన మోటివేషనల్ టాక్ లో భాగంగా స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి లక్ష్మణ్ కుమార్ గారు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా భావాన్ని కొనియాడుతూ, మూర్తిమత్వ వికాసం పెంపొందించుకొని జీవన నైపుణ్యాలను ఎలా వినియోగించుకోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పడాల తిరుపతి గ్రామ సర్పంచ్ శ్రీమతి బత్తిని భవానీ ప్రవీణ్ గారు, ఉప సర్పంచ్ శ్రీ కుమ్మరి అనిల్ కుమార్ , గ్రామ కార్యదర్శి శ్రీ ఎస్ బాబీ , వార్డు మెంబర్లు యువకులు, విద్యావేత్తలు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి లక్ష్మణ్ కుమార్ ని దృశ్యాలువాతో సత్కరించారు.

# ఆర్డీటీకి ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణపై హర్షం: జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు...

### క్షీరాభిషేకం చేసిన కూటమి శ్రేణులు...

**నార్పల మార్చి 25, (చట్టం) న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్ సి ఆర్ ఎ ను పునరుద్ధరించడంతో ఎన్డీఏ కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక గాంధీ సర్కిల్ వద్ద ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేశ్ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,అర్డిటి సంస్థ వ్యవస్థాపకుడు ఫాదర్ చిత్రపటాలకు క్షీరా భిషేకం చేశారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి నాయకులు అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ అర్డిటి ఎఫ్ సీఆర్ఎ రెన్యువల్ పునరుద్ధరించేందుకు ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రాయలసీమ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఆర్డీటీ సంస్థను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ఆర్డీటీ ఎంతో కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల కన్వీనర్ బండ్లపల్లి కుల్లాయప్ప, జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, బీజేపీ పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి



# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చున్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు

### ఇరాన్‌కు 15 డిమాండ్ ముందు పెట్టిన ట్రంప్

### 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం

**వాషింగ్టన్,మార్చి25** : పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం. ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్ ÷ర్ ఎ÷-లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం.ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం.ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం.మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం.ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం. భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

## రామ్‌చరణ్ కోలుకున్నాడు: పెద్ది టీమ్

**హైదరాబాద్,మార్చి 25** : 'పెద్ది' సినిమా సెట్స్‌లో రామ్‌చరణ్‌కు గాయపడటంపై టీమ్ స్పందించింది. ప్రస్తుతం ఆయన కోలుకున్నారని తెలిపింది. సెట్స్‌లో చరణ్ కుడి కంటికి స్వల్ప గాయమైందని, వెంటనే తగిన చికిత్స జరిగిందని పేర్కొంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిమానులకు సూచించింది. చరణ్ గాయం విషయంలో వస్తున్న రూమర్లను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. గురువారం నుంచి చరణ్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొంటారని తెలిపింది.

## చంద్రబాబు చీరాల పర్యటన రద్దు

బాపట్ల,మార్చి 25 : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం చీరాల మండలం పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా, చీరాల మండలంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనవలసియున్నది. అమరావతిలో మార్చి 28 న ఎపి ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఉండటంతో చీరాల పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

### అమరావతి రాజధానిపై తీర్మనం చేయనున్న అసెంబ్లీ

అమరావతి,మార్చి25(ఆర్ఎన్ఎ): ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

------

# సిరిసిల్ల నేతన్నలను కాపాడండి

### విద్యుత్ బాకాయిలు మాఫీ చేయండి

### డిప్యూటీ సీఎం భట్టికి కెటిఆర్ వినతి



హైదరాబాద్,మార్చి25 : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిరిసిల్ల పవర్‌లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్‌చార్జీల భారంపై తుమ్మలకు సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేసి, వాటిని మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రిని కలిసి ఒక లేఖను అందజేశారు.

సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయ వంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్.పి. వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న 'బ్యాక్ బిల్లింగ్' భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆయన వివరించారు. 2016 నుంచి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్.ఎస్.ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్‌చార్జీలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు మూతపడటంతో పాటు, ఇటీవల కాలంలో ఆర్థిక ఇబ్బందులతో 13 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుల భారాన్ని మానవీయ కోణంలో రద్దు చేసి నేతన్నను అదుకోవాలన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరుతూ కింద పేర్కొన్న అంశాలపై విజ్ఞప్తి చేశారు:? సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న బ్యాక్ బిల్లింగ్ మరియు సర్‌చార్జి మొత్తాలను పూర్తిగా మాఫీ చేయాలి. పాత బకాయిలతో సంబంధం లేకుండా, పరిశ్రమకు నిరంతరాయంగా విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా ఆదేశాలుఇవ్వాలి.కార్మికులు మళ్లీ ఆత్మహత్యల బాట పట్టకుండా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. సిరిసిల్ల నేతన్నల సమస్య కేవలం ఒక ప్రాంతానిది కాదని, అది వేలాది కుటుంబాల మనుగడకు సంబంధించినదని కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.కెటిఆర్ గారితోపాటు ఏంఎల్సీ ఎల్ రమణ గారు కూడా ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

### ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు

### పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,మార్చి25 : ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా-ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# రాష్ట్రంలో పెట్రోల్ కొరత లేదు

### డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు

### కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి

### కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



హైదరాబాద్,మార్చి25 : తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పాక్ లాగా భారత్ దళారీ దేశం కాదు

### అఖిలపక్షంలో విదేవాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,మార్చి25 : పాకిస్థాన్‌ను 'దళారీ' దేశంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభివర్ణించారు. పాకిస్థాన్‌లాగా భారతదేశం ఎప్పుడూ మధ్యవర్తిత్వం నెరపే దేశం, దళారీ దేశం కాదని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్‌తో మధ్యవర్తిత్వం వహించేందుకు పాక్ ముందుకు రావడంపై అఖిలపక్ష సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు చెబుతున్నారు. దీనిపై జైశంకర్ స్పందిస్తూ, పాకిస్థాన్ దళారీ దేశమని అన్నారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ దళారీ దేశంగా వ్యవహరించదని చెప్పారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడంతో మధ్యవర్తిత్వం వహించడానికి పాక్ ఉత్సాహం కనబరుస్తోంది. చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని పాక్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని విపక్షాలు ప్రశ్నించినప్పుడు, భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉందని, ఎన్నడూ దళారీ దేశంగా వ్యవహరించదని జైశంకర్ వ్యాఖ్యానించారు.

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

### ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మోహరింపు

### అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు

వాషింగ్టన్,మార్చి25 : ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి.

ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టార్గెట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది.

ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు. ఏవియేషన్ బ్రిగేడ్‌లో అటాక్, ట్రాన్స్‌పోర్ట్, కార్గో హెలికాప్టర్లు ఉంటాయి. ఓ ఆర్టిల్లరీ యూనిట్, లాజిస్టిక్స్ బ్రిగేడ్ కూడా ఉంటాయి. 82వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌ను మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పాటు చేశారు. కానీ యుద్ధం ముగిసిన తర్వాత డిమొబిలైజ్ చేశారు. అయితే మళ్లీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఈ సైనిక బృందాన్ని తీసుకొచ్చారు. 1942లో అమెరికన్ ఆర్మీకి చెందిన ఫస్ట్ ఎయిర్‌బార్న్ డివిజన్‌గా రూపాంతరం చెందింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 82వ ఎయిర్‌బార్న్ దళం పలు యుద్ధాల్లో పాల్గొన్నది. వియత్నం, గ్రెనడా, పనామా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాలో ఐసిస్ ఆపరేషన్స్‌లో ఈ దళం విధులు నిర్వర్తించింది.

# తేనెటీగల దాడితో పరుగులు

### గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

నంద్యాల,మార్చి25 : శ్రీశైలం డ్యామ్ వద్ద తీవ్ర విషాదం నెలకొంది. తేనెటీగల దాడిలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. పిల్లి వీరస్వామి(52) అనే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్.. శ్రీశైలం డ్యామ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో ఉండగా వీరస్వామిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. విపరీతంగా కుడుతుండడంతో తప్పించుకునే ప్రయత్నం చేశాడు.. దాడి నుంచి తప్పించుకునే క్రమంలో పరుగులు తీశారు. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. కానిస్టేబుల్ మృతి బాధిత కుటుంబం, డిపార్ట్‌మెంట్‌లో తీరని శోకాన్ని మిగిల్చింది.

# అభివృద్ధి మనం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## సుమారు. రూ.250 కోట్లతో నూజివీడు నియోజకవర్గం అభివృద్ధి

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 25 చట్టం ప్రతినిధి :**



నూజివీడు:మార్చి:25

నియోజవర్గం ఆగిరిపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా నియోజవర్గంలో సుమారు.రూ. 250కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రివర్యులు తెలిపారు. గతంలో ఆర్థిక విధ్వంసం చేసిన గత ముఖ్యమంత్రి అభివృద్ధి పనులను చేపట్టలేదని ఒక్క తట్టమట్టి కూడా వేయలేదని రహదారులు పూర్తిగా ద్వంచమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన 20నెలల్లోనే నూజివీడు నియోజకవర్గ ములో సుమారు. రూ. 250 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతుకు అన్నదాత సుఖీభవ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించమన్నారు. రైతులకు ఐదు సూత్రాల పథకంతో ప్రతి ఒక్క రైతుకు నీరందించాలనే దృఢ సంకల్పంతో అన్నదాత సుఖీభవ కింద 20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కృష్ణ నది జలాలను డెల్టాప్ ప్రాంతం వాళ్లు వాడుకోగా మిగిలిన జలాలు త్రాగు, సాగు నీరు కు అందించాలని ప్రభుత్వం ప్రతి ఒక్క నీటిబొట్టు వడిచిపెడుతుందని తెలిపారు. రైతుల వ్యవసాయ లాభ చాటి కోసం అనేక పథకాలు రూపొందించిందని తెలిపారు ఉదా, 90శాతం రాయతీతో డ్రోన్లు, ట్రాక్టర్లు 50 శాతం రాయితీ తో డ్రిప్ ఇరిగేషన్లు ఇలా పలు వ్యవసాయ పనిముట్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.వరి పంట కాకుండా వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని పామాయిలు ఆర్టికల్చర్ మొక్కజొన్న వంటి లాభజాటి పంటలు వేయాలని రైతులకు సూచించారు. దాన్యం కొన్న 24 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు 20 లక్షల ఉద్యోగాలు కల్పనగా లక్ష్యంగా గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సుమారు.17వేల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలను నియమించామని ఇలా అనేక డిపార్ట్మెంట్లో వేల ప్రభుత్వ ఉద్యోగ కల్పన జరిగిందని అన్నారు. నియోజవర్గంలో సుమారు.35,529 మంది రైతులకు గాను సుమారు 20 కోట్లు అన్నదాత సుఖీభవ అర్థి క సహాయం అందించిన ఏకైక ప్రభుత్వం అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వ అన్నారు. విశాఖ జిల్లాలో శంకుస్థాపన చేసిన మిట్టల్ ఉక్కు కర్మాగారం దేశానికే తలమానికంగా నిలుస్తుంది అన్నారు. సుమారు.రూ. 1.35 కోట్లతో పెట్టుబడితో నిర్మించే ఉక్కుపరిశ్రమ లక్షల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని మరియు ప్రభుత్వానికి 12 వేల కోట్ల ఆదాయం వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం తల్లికి వందనం ఇంట్లో ఒక విద్యార్థినికి ఇస్తే కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం రూ.15వేలు అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏడాదికి 18 మిలియన్ టన్ల ఉక్కు ఉత్పత్తి చేస్తుంది అన్నారు. అంతేగాక దీని కనుగుణంగా అనేక కుటీర పరిశ్రమలు కూడా వస్తాయన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి మంత్రివర్యులు నారా లోకేష్ కృషి పట్టుదలతో ఈ ఉక్కు ప్లాంట్ ఆంధ్ర రాష్ట్రంలో నెలకొల్పారని మంత్రివర్యులు తెలిపారు. రాష్ట్రంలో లక్షల మంది చదువుకున్న విద్యార్థులు ఉద్యోగ కల్పన కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే పెద్ద పారిశ్రామిక వాడగా రూపొందుతుందని,విశాఖపట్నంలో గూగుల్ సంస్థ,ఉక్కు కర్మగారం డేటా సెంటర్లు సాఫ్ట్వేర్ సంస్థలు అనేక సంస్థలు 20 నెలల్లో కూటమి ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 20 నెలల్లో కూటమి ప్రభుత్వం సుమారు. 6.80లక్షల ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును గత ప్రభుత్వం తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి వచ్చే సంవత్సరానికి పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోజనం బావుంది

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 25 చట్టం ప్రతినిధి :**

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన మంత్రి కొలుసు పార్థసారథి గారు..

ఆగిరిపల్లి మండలం, ఈదర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి గారు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం తింటూ విద్యార్థులతో మాట్లాడి, భోజనం నాణ్యత, పాఠశాలలో బోధన తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థులు సంతృప్తికరంగా భోజనం చేయాలని, నాణ్యతలో చిన్న లోపం ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డొక్కా సీతమ్మ పేరుతో కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.జిల్లా పరిషత్తు



ఉన్నత పాఠశాలం1 మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం తింటూ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలు ఏలా చెప్తున్నారు, భోజనం ఏలా ఉంటుందని, తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అకస్మికంగా తనిఖీలు చేశామని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించామని, విద్యార్థులు సంతృప్తి చెందారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజన నాణ్యతను ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగగ్గా పరిశీలించాలని ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. భోజన నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో చేయలేని ఉపాధ్యాయులు భర్తీని కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధిపాము శారద, విద్యా కమిటీ చైర్మన్ కంచిర్ల అంజయ్య, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచ్ల పోరం ప్రచార కార్యదర్శిగా చోక్ల తండా సర్పంచ్ భూక్యా రాజారామ్ నాయక్...



పంచాయితీలే స్థానిక ప్రభుత్వాలు గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

తెలంగాణా రాష్ట్ర పంచాయితి సర్పంచ్‌ల సంఘం (రిజిష్టర్ నెం.563/04)

ఆఫీస్ ప్లాట్ నెం.104, తాజ్ ఎన్‌క్లేవ్, వాసవి హాస్పిటల్ ఎదురు, లక్డికాపూల్, హైదరాబాద్-500004, తెలంగాణా. 25-03-2026

ఎన్నిక పత్రము

శ్రీ [illegible] గారు


[illegible] పంచాయితి సర్పంచ్‌ల సంఘంనకు గా ఎన్నిక కాబడినారు.

మీ భాధ్యతలను సర్పంచ్‌ల సంక్షేమమునకు, సంఘబలోపేతమునకు క్రమశిక్షణ తో పని చేయగలరని, రాష్ట్ర, జిల్లా సంఘనియమ నిభంధనలకు లోబడి పని చేయాలని నిర్దేశిస్తూ, అభినందిస్తూ, ఎన్నిక పత్రమును అందజేయడమయినది.

సాధాని భూమన్న యదవ్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర పంచాయితి సర్పంచ్‌ల సంఘం

కాయితి ఆశాదీప్ రెడ్డి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర పంచాయితి సర్పంచ్‌ల సంఘం

**తుర్కపల్లి,25 మార్చ్,(చట్టం) :** బుధవారం నూతనంగా ఎన్నోకోబడిన సర్పంచ్ల పోరంలో తుర్కపల్లి మండలంలోని చోక్ల తండా సర్పంచ్ భూక్య రాజారామ్ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితులైనారు తదనంతరం మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య గారికి,సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సాధని భూమన్న గారికి, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ అనునిత్యం సర్పంచ్ల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....




# ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థలకు డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదా



స్థానిక ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థలకు యూ.జి.సి. న్యూ ఢిల్లీ వారు డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదాను కల్పించినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ ఆర్. వెంకట్రావు గారు తెలియజేసారు.

2007వ సంవత్సరంలో ఎన్.ఆర్.ఐ. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మరియు 2008వ సంవత్సరంలో ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని స్థాపించి, 2018లో అటానమస్ హోదాను కల్పించుకొని, నాక్ ఎ-గ్రేడ్, ఎన్.బి.ఎ-టైర్ ఒన్ అక్రిడేషన్లతో అంచలంచెలుగా ఎదిగి 2026లో డిమ్డ్ టు బి యూనివర్సిటీ హోదాను పొందడం జరిగింది.

2026-27 విద్యా సంవత్సరం నుండి డా॥ ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ.ఐ.టి. డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదాలో బి.టెక్., యమ్.టెక్., బి. ఫార్మసీ., యమ్.బి.ఎ., మరియు యమ్.బి.ఎ., తదితర కొత్త కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమైనదని విద్యా సంస్థల సి.ఇ.ఓ. శ్రీ ఎమ్. తేజ్ సాయి గారు తెలియజేసారు.

డీమ్డ్ యూనివర్సిటీకి సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి చేతుల మీదుగా విద్యా సంస్థల ఛైర్మన్ డా॥ ఆర్. వెంకట్రావు గారు అందుకున్నారు. ఉన్నత విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ధ్యేయంగా ఎన్.ఆర్.ఐ. డీమ్డ్ టు బి యూనివర్సిటీ రీసెర్చ్ పరంగా, ఉపాధి విద్య, ఆధునిక విద్య అందించడమే ధ్యేయమని కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ గుత్తా సాంబశివ రావ గారు తెలియజేసారు. యూనివర్సిటీ నూతన కార్యనిర్వహణాధికారులను త్వరలోనే ప్రకటించి, యూనివర్సిటీకి సంబంధించిన ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్, తేదీలను, కోర్సు వివరాలను మరియు మెరిట్ స్కాలర్షిప్ వివరాలను త్వరలోనే తెలియజేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సి. నాగభాస్కర్ గారు తెలియజేసారు.

# నూతన రహదారికి శ్రీకారం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మార్చి 25 చట్టం ప్రతినిధి :** ఆగిరిపల్లి మండలం, ఈదర గ్రామంలో రూ.150 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు పాల్గొని రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యమని తెలిపారు.

# కాలజ్ఞాని బ్రహ్మంగారి నాటక ప్రదర్శన



**కొడిమ్యాల, మార్చి 25 (చట్టం) :** జిల్లా కేంద్రంలో కాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరబ్రహ్మేంద్రస్వాముల వారి నాటక కళామండలి, జగిత్యాల వారిచే జిల్లా కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయం సమీపంలోని అంగడి బజార్ ఆవరణలో ఏప్రిల్ 1(బుధవారం)రాత్రి నాటక ప్రదర్శన ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కావున అసంఖ్యాక భక్తులు నాటక ప్రదర్శనను తిలకించి, స్వామి కృపకు పాత్రులై విజయవంతం చేయాలని అన్నారు.

# కమ్యూనిటీ చెరువు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న బీజేపీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి.




**నార్వల మార్చి 25, (చట్టం) న్యూస్ :** నార్వల మండలం గుంజే పల్లి గ్రామంలోదశాబ్దాలుగా వేధిస్తున్న తీవ్ర తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా గ్రామస్తులు ఒక చారిత్రాత్మక అడుగు వేశారు. ఎవరిపైనా ఆధారపడకుండా, తమ ఊరి కష్టాలను తామే తీర్చుకోవాలని సంకల్పించి, సర్వే నంబర్ 231 లో సామూహిక చెరువు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం గ్రామానికి చెందిన రైతులు తమ పట్టా భూములను ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా గ్రామ ఉమ్మడి ప్రయోజనం కోసం స్వచ్ఛందంగా అప్పగించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన ప్రాథమిక అభివృద్ధి నిధిని బొమ్మక సుదర్శన రెడ్డి (ఓబి రెడ్డి) గారి కుటుంబం సమకూర్చి ఈ కార్యానికి శుభారంభం పలికారు. ఈ నిధులతో చెరువు తవ్వకం మరియు ఆధునీకరణ పనులు వేగవంతం అవుతున్నాయి. . ఈ చెరువు ద్వారా భూగర్భ జలాలు పెరిగి, గ్రామ తాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని గుంజేపల్లి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ యువ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, బి. హనుమంత్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# చట్టం సాహితీ లోకం

95814 19999

## ఆశల తపాలా :



అవేవో "ఇనప డబ్బాలు" కాబోలు
వాటి దేహాల తలకాయలకు టోపీల
వంటి ఆకారాలు
దేహం నడిబొడ్డున
కిటికీ వంటి జోబులతో..
నా బాల్యంలో
విధి స్తంభాలకు
మా ఊరి మధ్య
రావి చెట్లకు "
గొడుగులాంటి
ఇనుప డబ్బాలు
" గోడలకు
వ్రేలాడుతూ...
నా కంట్లో పడ్డాయి..
అదేదో వింత డబ్బా
అన్నట్లు
ఎర్ర డబ్బాని
చూస్తుండిపొయ్యాను
ఇంతలోనే
ఒక
రంధ్రసోరంగం
ఎందుకుందోనని...
తెగ ఘర్షణమౌతున్న
నా బాల్యం కు..
కొసర్లు
రాలిపోయిన
అక్షరాలు
అదేదో"
తపాలడబ్బా"
అన్నట్లు అర్థం
ఇచ్చాయి..
ఇక ఉత్తరాలకు సిద్ధపడ్డాను
అవసరాలు తీర్చినఉత్తరాలు...
బంధాలను కలిపిన ఉత్తరాలు...
మనీయార్డర్ల మాణిక్యాలు...
ఆరోగ్య సౌభాగ్యాలు...
"కోటి ఆశల"
ఎదురుచూపులు
ఆనాటి ఉత్తర బంధాలు
నా బాల్య జ్ఞాపకాలు...
మా ఊరి తపాలా
ఉత్తరాలు...
నాకెంతో విలువైన
జ్ఞాపకాలు...
తపాళపెట్టే ...
బంధాలు
మానవ సంబంధాలు
కలిపే
కేంద్రియా బంధాలు...
ఉత్తర బంధాలనే ..
మర్చిపోయిన
నేటి మానవులు...?
అలనాటి
ఉత్తరాలపై
"మహనీయుల
ముఖ దర్శనం"..
ఈనాడు
తెగిపోయిన
ఉత్తరబంధాలు
తెగబడ్డ సెల్
ఫోన్ చరవాణి
బంధాలు...
పొగడ్తల
రాతకోతలే
సెల్ ఫోన్ బంధాలు
నాటితరం
ఉత్తరాలను
కొనసాగిద్దాం...
" ఉత్తరాల వంతెన" పై
నవతరం
"ప్రేమబంధాలను నిర్మిద్దాం..

డాక్టర్.కందుల సుధాకర్ సేవ రత్న
ఖమ్మం జిల్లా
9390708322.



## చట్టం సాహితీ లోకం
95814 19999

### ఆశ్రిత మందార నారాయణ భక్తి గేయం



ఆశ్రిత మందార నారాయణా
దీనజనావన మధుసూదనా
కరుణా సాగర ఓ కమల నయనా
కరుణించి బ్రోచేటి ఓ శేషశయనా

శ్రీలక్ష్మి హృదయేశ ఓ నీలవర్ణా
క్షీరసాగర శయనా ఓ శ్రీనివాసా
ఆపదమొక్కుల వాడ ఓ వేంకటేశా
గోవింద గోవింద యని నిన్ను తలచేమయ్యా

సుజనులను శీఘ్రమే రక్షింతువు
నీ భక్తులను నీవే పోషింతువు
లోకరక్షకుడవు నీవు లోకేశ్వరా
సకల జనులకెల్ల సర్వేశ్వరా

శంఖుచక్రధర ఓ నారాయణా
శ్రీరమణ నిన్ను సేవింతునూ
సప్తగిరులపైన వెలసి యున్న
ఓ వేంకటేశా వేడుదునయ్యా

అఖిలాండేశ్వర ఆదుకోవయా
విశ్వమంతట నీవే ఉన్నావయా
ఎన్నెన్నో నామాలు నీకున్నవీ
ఏ రీతి నిను నేను పిలవాలయా

మంగళకర రూప నారాయణా
మమ్ము రక్షించేది నీవేనయ్యా
నేరక చేసిన దోషములన్నియు
మన్నించి రక్షించు నారాయణా

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం
95814 19999

### స్నేహ భక్తి!



అవతార పురుష స్నేహం...
అనంత ప్రయోజనకరం!
కృష్ణార్జునుల స్నేహం...
కురుక్షేత్ర విజయాధారం!
సుధామ శ్రీకృష్ణ స్నేహం...
స్వార్థరహిత ప్రేమమయం!
గోపాల కన్నయ్యల స్నేహం...
ఘనానుభూతుల నిలయం!
రాధాకృష్ణుల స్నేహం...
రమణీయ ప్రేమకు చిహ్నం!
సుగ్రీవ శ్రీరాముల స్నేహం...
సకల శుభాలకు నిర్వచనం!
హనుమ రాముల స్నేహం...
హరుని సేవలకు నిదర్శనం!
సత్యపురుషుల స్నేహం...
సందేహ, భయ రహితం
సర్వశక్తి, భక్తి దాయకం
సహజానందకరం, శుభకరం
సాధనారహిత ఫలితకరం
సరళతర ముక్తికి సాధనం!



ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ

## చట్టం సాహితీ లోకం
95814 19999

### శ్రీరామనవమి

ఆట వెలది పద్యాలు

1)
దశరథునిసుతుండు ధర్మ స్వరూపుండు
ధర్మమును నిలుపగ ధరణి పైన
నవతరించినాడు నాదర్శమూర్తిగా
రఘుకులమ్ము నందు రాముడుగను!

2)
అన్నదమ్ముల యెడ నభిమానమును గల్గి
సంచరించునెపుడు చక్కగాను
దుష్టుల దునుమాడి శిష్టుల రక్షించి
రక్ష జేసె ధరను రామ మూర్తి!

3)
నిర్మల మదినందు నీలమేఘశ్యామ
రామరామ యనుచు లక్షణముగ
దాశరథిని గొలువ తన్మయత్వము తోడ
సతము తోడునుండి సర్వమొసగు!

4)
సజ్జనులకు ప్రియుడు, సత్య మెపుడు పల్కు
మాట తప్ప డెపుడు మహిత గుణుడు
తండ్రి బాట నడచు ధార్మిక శ్రేష్ఠుడు
రామ చంద్రు డెపుడు రక్ష సేయు!

5)
శివుని విల్లు విరచి శ్రీరాముడు నిలువ
వచ్చి జానకమ్మ ప్రతిసరమును
రాముని మెడయందు రమ్యముగా వేసె
మోమున చిరు నగవు మొలకరించ!

ప్రతిసరము = పూలదండ

6)
ధర్మ రక్షకుండు దయగల వీరుడు
సత్య పథము లోన సాగు వాడు
జానకీ ప్రియుండు సద్గుణముల వాడు
నఘములెల్ల బోవు నతని తలువ.

7)
భక్తి తత్వమందు పరిపూర్ణ రూపుడు,
సకల సద్గుణుండు సత్య వ్రతుడు
ఏక పత్ని వ్రతుడు లోక బాంధవునిగా
బ్రతుకుబాట చూపు హితుడునతడు.

8)




ముగ్గురమ్మలకును ముద్దుల తనయుడు
సీతచేయిపట్టి చిత్రముగను
స్వీకరించినాడు సీతను భార్యగా
నేడడుగులు వేసి యెదలు మురియ!

9)
చైత్రశుద్ధ నవమి జానకీ రాముల
పెండ్లి జరుగు దినము వేడ్క గాను.
తరలి రండు వేగ తరియించగా నెంచి
సుకృతమొందగాను సుందరముగ!

సుకృతము= పుణ్యము

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం
95814 19999

### భార్య బానిస కాదు...భాగస్వామి...!



ఇకపై భర్తలదే వంటవార్పు
సమానత్వంపై సుప్రీంకోర్టు తీర్పు
నచ్చి మెచ్చి మెళ్ళో వేసిన
మూడుముళ్ల మంగళసూత్రం
బంగారు గొలుసు కాదు...అది
భార్యా భర్తల బాధ్యతల బంధం...!

పెళ్లి మంటపంలో
అగ్ని సాక్షిగా చేసిన
నాటి పెళ్ళినాటి ప్రమాణాలు...
మరునాడు వాడిపోయే
మల్లె పూదండలు కాదు
భాగస్వామి మేళ్ళో నూరేళ్ళు
మెరిసే బంగారు ఆభరణాలు...!

పక్కనే ఉన్న పవిత్రమైన
ప్రేమ విగ్రహాన్ని వదిలి పరస్త్రీ
మోహంతో దిక్కులు చూసే నక్కలు..
ఎంగిలి మెతుకులకాశపడే కుక్కలు..!

అనుమానమనే పెనుభూతం
మనిషికి మానని పెనురోగమైతే
ప్రేమపక్షి రెక్కలు విరిగి
సంసారం శవపేటికవుతుంది...!

గంటల తరబడి వంటగదిలో
మంటలతో పోరాడి చేసే
వంటల్ని వంకపెడితే అవమానిస్తే
ముక్కలయ్యేది ఆమె చల్లని మనసే..!

చెమట బిందువులతో
ఇంటి గడియారాన్ని నడిపించే
ఆమె ఒక నిశ్శబ్ద సూర్యబింబం
కనిపించకనే కుటుంబాన్ని వెలిగిస్తుంది.!

బాధలన్నీ దాచుకుని బట్టలుతికి
పిల్లల నవ్వుల్లో తన కన్నీరును దాచి
సంసారమనే యజ్ఞంలో అనునిత్యం
దహించుకుపోయే హోమాగ్ని ఆమె ..!

అట్టి అన్నపూర్ణను గృహదేవతను
జీవితాంతం జీతం లేని నౌకరిగా
వంటింటి కుందేలుగా మార్చడం
మానవత్వానికే మాయని మచ్చ...!

ఎప్పుడో చెప్పెను వేమన గారు
అపుడే చెప్పెను బ్రహ్మం గారు
ఇపుడే చెబుతుంది సుప్రీంకోర్టు
భార్య బానిస కాదని భాగస్వామియని..!

వంటగదిలో ఆమె ఒంటరి కాదని...
వంటపని ఇంటిపని భర్త బాధ్యతని...
అంట్లుతోమడం బట్టలుతకడంలో
సమానత్వ గీతం ఆలపించాలని...!

భార్యాభర్తలు అంటే...
రెండు శరీరాలు కాదని...ఒక ఆత్మని...
సంసారమను రథానికి రెండుచక్రాలని...
అదే అర్ధనారీశ్వర తత్వమని...
అదే సుఖసంసారానికి శ్రీకారమని...!


ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం తీర్పు
తెచ్చింది భార్యా భర్తల బంధంలో మార్పు.

రచన:
పోలయ్య కవి
కూకట్లపల్లి
హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం
95814 19999

### నాకెందుకో...



నాకెందుకో...
మంచిగా మెలగాలని ఉన్నది ---
మాటల్లో మమతా మాధుర్యం కలిపి
మనసుల్ని మల్లెల పరిమళంగా మార్చాలని ఉన్నది.

నాకెందుకో...
తలలను తట్టాలని ఉన్నది ---
తల్లిలా తడిమి తీరుతూ
తప్పొప్పులు తెలియజేసి త్రోవ చూపాలని ఉన్నది.

నాకెందుకో...
గుండెలు గుబాళింపజేయాలని ఉన్నది ---
శ్రావ్యమైన సప్తస్వరాలతో
భావాల గీతాలు గుండెల్లో కుమ్మరింపజేయాలని ఉన్నది.

నాకెందుకో...
హృదయాలను హత్తుకోవాలని ఉన్నది ---
హత్తుకున్న క్షణాల్లోనే
హరివిల్లు రంగులు నింపాలని ఉన్నది.

నాకెందుకో...
మదులను ముట్టాలని ఉన్నది ---
మురిసే మనసుల మడతల్లో
మమతల దీపాలు వెలిగించాలని ఉన్నది.

నాకెందుకో...
చెంతకు చేరాలని ఉన్నది ---
సమీపమైన హృదయాల్లో
చిరునవ్వుల చినుకులు చల్లే చల్లని మేఘమవాలని ఉన్నది.

నాకెందుకో...
మనుషుల మధ్య తిరగాలని ఉన్నది ---
మాటల్లో మాధుర్యం, మమకారం మేళవించి"
మానవత్వం మళ్లీ మేల్కొల్పాలని ఉన్నది.

నాకెందుకో...
సమాజానికి సేవ చేయాలని ఉన్నది ---
సాయంలోనే సత్యం చూసి
సంతృప్తి సౌఖ్యాల్ని పంచాలని ఉన్నది.

నాకెందుకో...
సూక్తులు చెప్పాలని ఉన్నది ---
సుభాషితాల సిరులతో
సూక్ష్మ సత్యాలు సజీవం చేయాలని ఉన్నది.

నాకెందుకో...
భళిగా బోధించాలని ఉన్నది ---
బోధనలో బంగారు బాటలు చూపించి
బతుకు బాటలో వెలుగులు నింపాలని ఉన్నది.

నాకెందుకో... ఇది అంతా ఎందుకో తెలియదు గానీ ---
మనసు మాత్రం మెల్లగా చెబుతోంది...
మనిషిగా పుట్టిన పుణ్యానికి ---
"మానవత్వం పూయించి ---
మనసుల మధ్య నిత్యం పరిమళమవమని"!


గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మనస్సు పాడే గీతం

మనస్సు లోని
కలలన్నీ రాలిపోయి
జీవం చెమ్మ ఇగిరిపోయి
యాతనల బ్రతుకు పోరులో
నటనల కుసంస్కారులు
నేడో రేపో వెలిపోయే గుంటనక్కలు
స్వచ్ఛమైన హృదయం
వెన్నెలలు పంచితే
ముకుళించిన పూవులు
చిన్నదాని నగుమోములా వికసిస్తూ
వసంతాలు తరలివస్తూనే
ఆకుపచ్చని వనంలోని
పూవులల్లిన చంద్రవదని
హృదయం పలికే సప్తస్వరాలు,,,,,,
నీ గుబులు గుండె చప్పుడు
వినిపించగానే అశ్వరూఢుడనై
జైత్రయాత్రకు సన్నద్ధమయ్యే వేళ,,,,
నా జీవనయాత్ర కొంతకాలమేనని
సమయస్ఫూర్తితో నిన్ను వేడుకుంటున్నాను
నేనెగరేసే జయం పతాకం
సమం సమం నక్షత్రాల వర్షం
నా జీవనయాత్ర కొనసాగినంత మేరా
ఇదిగో ఇదే నా హామీ,,,,
వెలుగులను చీదరించుకోకు
గులాబీలు విలపిస్తాయి
వెన్నెల రేయి వెలవెలపోతుంది
వెలుగు నీడలు కదలిపోతూనే ఉంటాయి
కాలంలో ఎప్పుడో ఒకప్పుడు కలిసిపోయి
చెరల జీవితం ముగుస్తుంది,,,,,
నా అక్షరాలు అగమ్యగోచరమై
నా జ్ఞాపకాల శిథిలాల మధ్య రోదిస్తూ
అక్షరాల పుటలను కాలం కమ్మేస్తుంది
ఈ ధరిత్రి యథావిధిగా ఎవరి రొంపి వారిది
నీవనుకుంటావు ఎవరి జీవితమైనా ఇంతే కామోసు,,,,,
నిర్లజ్జగా జీవితాన్ని కొనసాగించడమే
జ్ఞాపకాల ఒడిలో జ్ఞానిలా,,,,,,!!

అపరాజిత్
సూర్యాపేట



## చట్టం సాహితీ లోకం
95814 19999

### రాములోరి పెళ్లంటా.. (జానపద గీతం)

ఊళ్లోని గుళ్లో సీతా రామూ లోరి..పెళ్లంటా
ఊరూ వాడా.. పండగా ..ముగ్గూ లంట..
సీతా.. అమ్మోరీ పెండ్లీకీ..సిలుకు సీరా
సుట్టూ కొచ్చిందీ..నా రంగీ..!

గిల్టూ నగలూ పెట్టూ కొచ్చింది..నారంగీ
కండ్లాకు కాటుక ఎట్టూ కొచ్చిందీ..నా రంగీ
మంధారా పూలూ.. సిగాలోనా.. తురుముకొచ్చింది
తానే పెండ్లీ.. కూతురంత..సింగారించు కొచ్చింది

అద్దాల రవికాతో..రంభాలా ఒచ్చిందీ..నా రంగీ
రంగూల మట్టీ గాజులూ.. తొడూక్కోనీ..
చేతులూ గలా గలాడించు కొంటూ..
పూసలా.. సైనూ..ఎండీ కాలీ గజ్జాలు..
ఏసూ కోనీ..రతీ దేవీలా వొచ్చింది..నా రంగీ

పట్టూ సీరాలు కట్టుకొనీ..బంగారు నగలూ
పెట్టూ కొనీ..పొగుడూరు కొట్టూకోనీ..
లిప్పూ టిప్పూలు పూసూకొనీ..పూలా
బుట్టాలు సేతా పట్టూ కొనీ..వొయలూ
కులుకూలూ.పోతూ వచ్చీనా..ఆడోళ్ళనంతా..

..మొగోళ్లంతా..కండ్లూ పత్తి కాయల్లా
చేసూ ..కోనీ..చొంగా కార్చూ కొని..ఆ
ఆడోళ్లనూ ఎర్రి సూపులు సూస్తుంటే..

నేనూ..ఒల్లంతా కండ్లూ చేసుకొని..నా రంగినే
చూస్తూ ఉన్నా..!నా గుండేల నిండా
నా కండ్లా నిండా..!నా బతుకూ అంతా..
ఇట్టాగే ఉండాలీ..!నా రంగీతో..సల్లంగా



నా కాపురము..నిండాలి..పండాలి..!
(27-3-2026..శ్రీరామ నవమి సంధర్భంగా)

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### రెండు హృదయాల సంగమం

( వెన్నెల జల్లులు)

మన ఇద్దరి మధ్య ప్రేమ అంతరతమము,

ఇది రెండు హృదయాల అద్భుత సంగమము,

కాకూడదు ఎప్పుడూ మన అనురాగము అంతిమము,

నీతో గడిపిన జీవనమే మధుర భావనము,



నీలో నేను లేనా అన్నదే ఉద్దేశ్యము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై



రాజమౌళి మూవీ కోసం భారీ సెట్టింగ్

## చట్టం చిత్రం

# హైదరాబాద్‌లో వారణాసి నిర్మాణం







రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి. ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు 700 మీ 400 అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను



మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి 2027 వరకూ సాగనున్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. వారణాసిలోని గంగా నది తీరం, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను రాజమౌళి నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి తన సినిమాల్లో లొకేషన్లకు ఇచ్చే ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో ఒక కీలకమైన సన్నివేశం వారణాసి నేపథ్యంలో సాగుతుందని, అందుకే ఈ భారీ సెట్ పనులు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాలో ఒక సాహసికుడిగా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా వారణాసి వంటి పుణ్యక్షేత్రాలను కూడా జోడించడం రాజమౌళి మార్క్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రాలలోని గ్రాండియర్ చూస్తుంటే, రాజమౌళి మరోసారి ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు తన మేకోవర్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. పొడవాటి జుట్టు, గడ్డంతో ఆయన కనిపిస్తున్న లుక్స్ ఇప్పటికే వైరల్ అయ్యాయి.

ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ఎ÷-లాన్ చేస్తున్నారు. మహేశ్ బాబుకి జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ చిత్రంలో విలన్‌గా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్న విషయం తెలిసిందే.

# దురంధర్ -2 కలెక్షన్ల సునామీ

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ, రికార్డులను తిరగరాస్తోంది. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 919 కోట్ల గ్రాస్ వసూళు సాధించడం విశేషం. ఇందులో ఇండియాలోనే రూ. 695 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు నమోదు చేయడం సినిమా దూకుడుకు నిదర్శనం. వీక్‌డేస్‌లో కూడా కలెక్షన్లు ఏ మాత్రం తగ్గడం లేదు. ఐదో రోజు రూ. 65 కోట్లు, ఆరవ రోజు రూ. 56 కోట్లకు పైగా నెట్ కలెక్షన్లు రాబట్టింది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా 'ధురంధర్ 2' దూసుకుపోతోంది. ఇప్పటికే రూ. 200 కోట్ల మార్క్‌ను దాటేసి, గ్లోబల్ స్థాయిలో భారీ వసూళ్లను అందుకుంటోంది.

ఈ వేగాన్ని చూస్తుంటే, కేవలం వారం రోజుల్లోనే రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అత్యధిక వేగంగా వారం రోజుల్లోనే వెయ్యి కోట్లు రాబట్టిన చిత్రంగా సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయనుంది ధురంధర్ 2. సుమారు నాలుగు గంటల భారీ రన్‌టైమ్ ఉన్నప్పటికీ, ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరించడం విశేషం. మొదటి భాగం సుమారు రూ. 1400 కోట్ల వసూళ్లు సాధించిన నేపథ్యంలో, 'ధురంధర్ 2' రూ. 2000 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. బాలీవుడ్‌లో హిట్ సినిమాలకు లాంగ్ రన్ ఉండటం ఈ అంచనాలకు బలం ఇస్తోంది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ తన పవర్‌ఫుల్ యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోగా, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో మెప్పించారు. మొత్తానికి 'ధురంధర్ 2' భారతీయ సినీ చరిత్రలో కొత్త రికార్డులను సృష్టించే దిశగా దూసుకెళ్తోంది.




# సర్కే చునార్ తేరీ సర్కేలో అశ్లీలం తెలియదు

## దర్శకుడు ప్రేమ్ స్పందన

ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే.అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు.

'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాట లిరిక్స్‌ను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు.


ఇటీవల ఈ అంశంపై ప్రేమ్ భార్య రక్షిత కూడా స్పందించిన విషయం తెలిసిందే. గతంలో 'పీలింగ్స్', 'డ్రీమమ్ వేకపమ్', 'చోలీ కే పీచే' వంటి వందలాది పాటలు వచ్చినప్పుడు అందరికీ అవి సాధారణంగానే అనిపించాయని.. ఇప్పుడెందుకు ఈ పాట విషయంలో ఇలా చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. ధ్రువ్ సర్జా కథానాయకుడిగా నటించిన ఈ మూవీలో నోరా ఫతేహి, సంజయ్‌దత్ కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 30న




# పెద్ది షూటింగ్‌లో రామ్‌చరణ్‌కు స్వల్ప గాయం

భయమేమీ లేదని వెల్లడించిన చిత్రబృదందం

త్వరగా కోరుకోవాలని పవన్ ఆకాంక్ష




మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఏప్రిల్ 30న ఈ చిత్రం విడుదల కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేసేలా దూసుకుపోతోంది చిత్ర యూనిట్. ప్రజెంట్ హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన ఒక కీలకమైన యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో రామ్ చరణ్‌కు గాయం అయినట్టుగా తెలుస్తోంది. ఆయన కంటి సమీపంలో స్వల్ప గాయం అయిందని సమాచారం. ఈ వార్త తెలియగానే అభిమానులు కాస్త ఆందోళన చెందినప్పటికీ, ఇది చాలా చిన్న గాయమని, అభిమానులు భయపడాల్సిన అవసరం లేదని చిత్ర యూనిట్ వర్గాలు తెలిపాయి. అయితే, కంటికి సంబంధించిన గాయం కావడంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. అలాగే.. రెండు రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చారు. దీంతో.. రెండు రోజుల రెస్ట్ తర్వాత తిరిగి రామ్ చరణ్ పెద్ది సెట్స్‌లో జాయిన్ అవనున్నారు. ఈ షెడ్యూల్ అయిపోయిన తర్వాత.. తదుపరి షెడ్యూల్‌లో ఒక స్పెషల్ సాంగ్ చిత్రీకరణలో పాల్గొననున్నారు. ఇక్కడితో షూటింగ్ దాదాపుగా కంప్లీట్ అయినట్టే. మరోవైపు, ఈ శుక్రవారం మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో మెగా సెలబ్రేషన్స్‌కు సిద్ధమవుతున్నారు అభిమానులు. ఆరోజు పెద్ది టీజర్ లేదా గ్లింప్స్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో చరణ్‌కు గాయం అనే వార్త మెగాభిమానులను కాస్త టెన్షన్‌కు గురి చేసినట్టైంది. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోరుకుంటున్నారు అభిమానులు. ఈ క్రమంలోనే తాజాగా రామ్ చరణ్ గాయం మీద పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్పందించారు. ఈ మేరకు మీడియాకు సమాచారం అందించారు. త్వరగా రామ్ చరణ్ కోలుకోవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షిస్తున్నట్లుగా పవన్ కళ్యాణ్ టీం ఒక మెసేజ్ షేర్ చేసింది. అయితే ఇప్పటివరకు రామ్ చరణ్ కి గాయాలు అయినట్లుగా 'పెద్ది' టీం కానీ, రామ్ చరణ్ టీం కానీ ప్రకటించలేదు. కానీ పవన్ కళ్యాణ్ స్పందించడంతో, ఈ వార్త కన్ఫామ్ అయినట్లయింది.

## ఇన్‌స్టాలోకి అన్నా కొణిదెల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఇప్పుడు సోషల్ మీడియాలోకి అడుగుపెట్టి 'అన్నా కొణిదెల'గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా ప్రారంభించగానే అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె తొలి పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మొదటి పోస్ట్ సాధారణ పరిచయంకి సంబంధించింది కాగా , రెండో పోస్టులో భర్త పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. తన బయోలో ' రష్యన్ హార్ట్ , ఇండియన్ సోల్ అని పేర్కొనడం ద్వారా తన వ్యక్తిత్వాన్ని అందంగా వ్యక్తపరిచారు అన్నా లెజినోవా. రష్యాలో జన్మించిన ఆమె, భారతీయ కుటుంబంలోకి కోడలిగా చేరిన తర్వాత రెండు సంస్కృతుల సమ్మేళనంగా జీవిస్తున్నానని తెలియజేసింది. అలాగే ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని కూడా తన ప్రొఫైల్‌లో తెలియజేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఎంట్రీ సందర్భంగా షేర్ చేసిన పోస్టులో, చాలా కాలంగా సోషల్ మీడియాలోకి రావాలని అనుకున్నానని, ఇప్పుడు సరైన సమయం అనిపించిందని తెలిపారు. చిరంజీవి ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మద్దతుతో ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఆమె ఖాతా ప్రారంభించిన కొద్ది గంటల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటడం విశేషం. అన్నా కొణిదెల ఇన్‌స్టాలోకి ఎంట్రీ ఇవ్వడంతో పవన్ కళ్యాణ్ తన భార్యకు స్వాగతం పలుకుతూ ఒక పోస్ట్ చేశాడు. 'డియర్ అన్నా కొణిదెల, ఇన్‌స్టాగ్రామ్‌లోకి నీకు సాదర స్వాగతం.. ఈ వేదిక ద్వారా నువ్వు అర్థవంతమైన మరియు స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకుంటావని ఆశిస్తున్నాను' అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.




# ఐపీఎల్ 19వ సీజన్‌కు అంతా సిద్ధం..



ఐపీఎల్ ట్రోఫీ సాధనకు ఇరుజట్లలో తొలి అడుగు ఎవరు వేస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐపీఎల్ కొత్త సీజన్ ఆరంభ మ్యాచ్ లో అదరగొట్టేదెవరు? బెదిదేరి ఎవరు? ఐపీఎల్ లో ఈ రెండు జట్లు ఎన్ని సార్లు తలపడ్డాయి? ఏ జట్టు ఎన్నిసార్లు గెలిచిందనేది అభిమానులు లెక్కలు వేసుకుంటున్నారు. ఇక ఐపీఎల్ అంటే బౌండరీల మోత... సిక్సర్ల హోరుతో బ్యాటర్ల విన్యాసాలు... ప్రమాదకర బంతుల్ని సంధించే బౌలర్లు పడగొట్టే వికెట్లు... చూసే అభిమానుల్ని కేరింతలు కొట్టించబోతున్నాయి. ఒక్కో జట్టుది ఒక్కో ప్రత్యేకత... ఆటగాళ్లది ప్రత్యేక శైలి. ఐపీఎల్ 18 ఏళ్ల చరిత్రలో రికార్డుల సృష్టిలో ఏ జట్టుకు ఆజట్టే ప్రత్యేకమని చెప్పవచ్చు. ఆటగాళ్లు మారిపోయినా.. ఆయా జట్ల తరఫున ఆడినపుడు సాధించిన రికార్డులు చెక్కుచెదరని రికార్డులుగా నిలిచిపోయాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున 18 ఏళ్లు పూర్తి చేసుకుని 19వ సీజన్లో ఆడే ఒకే ఒక ఆటగాడిగా విరాట్ కోహ్లీ ఎవరగ్రీన్ ఐపీఎల్ రికార్డు సొంతం చేసుకున్నారు. సుధీర్ఘకాలం ఒకే జట్టు తరఫున... ఆడటమే కాదు... అన్ని సీజన్లలో కలిపి అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్ గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18 సీజన్లను పూర్తి చేసుకుంది. ఈ అన్ని సీజన్లలో ప్రాతినిధ్యం వహించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు - డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ పేరు మార్చుకుని ఐపీఎల్ లో స్థిరపడి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటిదాకా ఐపీఎల్ లో అత్యధిక స్కోర్లు, అతి తక్కువ పరుగులు చేసిన సందర్భాలున్నాయి. ఐపీఎల్ రికార్డ్స్ ప్రకారం రాయల్ ఛాలెంజర్స్ జట్టు 273 మ్యాచులు ఆడి 133 మ్యాచుల్లో విజయం సాధించింది. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 197 మ్యాచులను ఆడి 93 విజయాలను సొంతం చేసుకుంది. పేరు మారినా... డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ జట్టు .... సన్ రైజర్స్ హైదరాబాద్.. వేర్వేరు పేర్లతో ఐపీఎల్ లో ట్రోఫీలను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై విజయం సాధించి చేజిక్కించుకున్నాయి. రెండు సందర్భాల్లోనూ ప్రత్యర్థి జట్టుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పరాజయాన్ని చవిచూసింది. 2009 ఐపీఎల్ సీజన్ ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ పై రోహిత్ శర్మ సారథ్యంలో డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. 2016లో రాయల్ ఛాలెంజర్స్ పై డేవిడ్ వార్నర్ సారథ్యంలో సన్ రైజర్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 2025 ఐపీఎల్ సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ జట్టు పై రజత్ పాటిదర్ సారథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీని తొలిసారిగా ముద్దాడింది.సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ మ్యాచుల్లో బెంగళూరు జట్టుతో పోటీపడి చారిత్రక పరుగుల రికార్డును సొంతం చేసుకుంది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా 2024 ఐపీఎల్ సీజన్లో మార్చి 30వ తేదీన హైదరాబాద్ చారిత్రక రికార్డు సృష్టించింది. మూడు వికెట్లను కోల్పోయిన హైదరాబాద్ జట్టు ఐపీఎల్ లోనే అత్యధికగంగా 287 పరుగులు సాధించి సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఆ మ్యాచులో హైదరాబాద్ ఆటగాడు... ట్రావిస్ హెడ్ 41 బంతుల్లో అద్భుతమైన సెంచరీ చేసి ఆ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఏడు వికెట్ల నష్టానికి 262 పరుగులతో సరిపెట్టుకుంది. ఐపీఎల్ లో గడిచిన 24 మ్యాచుల్లో విన్నింగ్ హిస్టరీని పరిశీలిస్తే... రాయల్ చాలెంజర్స్ పై సన్ రైజర్స్ హైదరాబాద్ దే పైచేయిగా ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ అయినా... లక్ష్యాన్ని చేదించే సమయంలోనూ బెంగళూరు జట్టుపై హైదరాబాద్ జట్టే విజయవకాశాలను చేజిక్కించుకుంది. 24 మ్యాచుల్లో 13 మ్యాచులను సన్ రైజర్స్ హైదరాబాద్ పైచేయి సాధిస్తే... 11 మ్యాచులను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. సన్ రైజర్స్ 166 సగటు పరుగులు కాగా... బెంగళూరు జట్టు సగటు పరుగులు 162గా నమోదైంది. జట్టు పరంగా అత్యధిక స్కోరు సాధనలోనూ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టే 287 పరుగులతో అగ్రస్థానంలో నిలించింది. 262 పరుగులతో బెంగళూరు జట్టు తర్వాత స్థానంలో నిలిచింది. అత్యల్ప స్కోరు సాధనలోనూ 72 పరుగులతో సన్ రైజర్స్ హైదరాబాదే పైచేయిగానిలిచింది. బెంగళూరు జట్టు 68 పరుగులు చేసి రెండో స్థానంలో నిలిచింది.

.............

# ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతా

## టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ



ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్ డౌన్ కొనసాగుతున్న వేళ క్రికెట్ ప్రపంచంలో అభిమానులును ఓ ప్రశ్న వెంటాడుతోంది. అదే 'ఎంఎస్ ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజనా?' అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోంది. 44 ఏళ్ల వయస్సులో తన 19వ ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై గత కొన్నాళ్లుగా ఊహాగానాలు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ విషయంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ధోనీ భవిష్యత్తు గురించి మీడియా ప్రతినిధులు సౌరవ్ గంగూలీని ప్రశ్నించగా.. ఆయన చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. "ధోనీ ఏం చేయాలో నేను ధోనీకే చెబుతాను కానీ మీడియాకు కాదు' అంటూ గంగూలీ స్పష్టం చేశారు. దీనిపై తానే స్వయంగా ఎంఎస్ ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతానని దాదా సంకేతాలిచ్చాడు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్లాన్ పై గంగూలీకి ముందే తెలుసా.. అనే చర్చ మొదలైంది.ప్రముఖ వ్యాఖ్యాత ఆకాష్ చోప్రా మాత్రం ఈ సీజనే ధోనీకి ఆఖరిదని బలంగా నమ్ముతున్నాడు. దీనికి ప్రధాన కారణం సంజూ శాంసన్ సీఎస్కేలోకి రావడం. సీఎస్కే రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చి రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. సంజూ శాంసన్ ఇప్పుడు ధోనీ వారసుడిగా సిద్ధంగా ఉన్నాడని.. వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా సంజూనే తీసుకునే అవకాశం ఉందని ఆకాష్ చోప్రా విశ్లేషించాడు. ఎంఎస్ ధోనీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్ గా మాత్రమే కనిపిస్తే.. ఇదే ఆయనకు వీడ్కోలు పలకడానికి సరైన సమయమని ఆకాష్ చోప్రా పేర్కొన్నాడు.ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి స్థాయిలో రుతురాజ్ గైక్వాడ్ టీంగా మారిపోయింది. జట్టు యాజమాన్యం కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మాత్రే, ప్రశాంత్ వీర్ వంటి యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఇటీవల జరిగిన 'ూాూ= 26' ఈవెంట్‌లో ధోనీ స్వయంగా సంజు శాంసన్, శివమ్ దూబేలను గౌరవించడం చూస్తుంటే.. నాయకత్వ బాధ్యతలను తన వారసులకు అప్పగించే ప్రక్రియ మొదలైందని స్పష్టమవుతోంది. ఎంఎస్ ధోనీ ఈ సీజన్ లో మెంటర్-కమ్-ప్లేయర్ పాత్రలో కనిపిస్తారా? లేదా తనదైన శైలిలో హెలికాప్టర్ షాట్లతో కెరీర్‌ను ఘనంగా ముగిస్తారా? అనేది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్..

## ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై ఘన విజయం



సొంత గడ్డపై న్యూజిలాండ్ జట్టుకు పరాభవం ఎదురైంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 33 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టుపై గెలుపొందింది. తద్వారా టీ20 సిరీస్‌ను 3-2తో గెలుపొందింది.ఐదో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్‌హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ టీమ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24), డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్‌లు తలా రెండు వికెట్లు సాధించారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

# ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా ఆర్యమన్ బిర్లా




ఐపీఎల్ చరిత్రలోనే ఓ సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన ఆర్సీబీ యాజమాన్యం మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్ల(రూ.16 వేల కోట్లకు పైగా) భారీ మొత్తాన్ని వెచ్చించి ఈ జట్టును కొనుగోలు చేసింది. బ్రిటన్‌కు చెందిన దయాజియో అనుబంధ సంస్థ 'యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్' నుంచి ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లపై పూర్తి 100 శాతం వాటాను ఈ కన్సార్టియం సొంతం చేసుకుంది. ఈ భారీ ఒప్పందంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.ఈ కీలక మార్పు తర్వాత ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమారుడు ఆర్యమన్ బిర్లా(28) ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్యమన్ బిర్లా కేవలం వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. ఆయనకు క్రికెట్‌తో అనుబంధం ఉంది. మధ్యప్రదేశ్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం ఆర్యమన్ బిర్లాకు ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో బెంగాల్ జట్టుపై సెంచరీ సాధించిన రికార్డు కూడా ఆయన పేరిట నమోదైంది. ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి గతంలో ఆయన డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం విశేషం.ఆర్యమన్ బిర్లా ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 2018 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆయనను రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సమయంలో ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. 2020లో తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తనను తాను అర్థం చేసుకోవడానికి ఆ విరామం తీసుకున్న ఆర్యమన్ బిర్లా.. ఇప్పుడు తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తూనే.. ఏకంగా ఓ ఐపీఎల్ జట్టుకే అధిపతిగా తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ కొనుగోలులో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్ 'బోల్డ్ వెంచర్స్', బ్లాక్‌స్టోన్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ భాగస్వాములుగా ఉన్నాయి. క్రీడలు, మీడియా, వ్యాపార రంగాలలో ఉన్న అనుభవాన్ని రంగరించి ఆర్సీబీని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టాలని వీరు భావిస్తున్నారు. ఆర్సీబీ ఎదుగుదలలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆర్యమన్ బిర్లా పేర్కొన్నారు.

# రెండో ట్రోఫీపై సన్‌రైజర్స్ కసరత్తు



ఐపీఎల్ 19వ సీజన్ సమరం ఇంకో మూడు రోజుల్లోనే మొదలవ్వనుంది. మార్చి 28న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో జరిగే తొలి మ్యాచ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ు) తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. అయితే 2013లో వచ్చిన సన్?రైజర్స్? తొలిసారి 2016లో ఛాంపియన్?గా నిలిచింది. వార్నర్ కెప్టెన్సీలో సన్?రైజర్స్? టైటిల్ ముద్దాడింది. ఇక 2018, 2024లో రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ఈ మూడు సీజన్లు మినహా ఆరెంజ్ ఆర్మీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. గత సీజన్‌లో అద్భుతమైన బ్యాటింగ్ లైనప్‌తో బరిలోకి దిగినా, కీలక సమయాల్లో తడబడి ప్లేఆఫ్స్‌కు చేరడంలో విఫలమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఉన్న అతిపెద్ద బలం బ్యాటింగ్ ఆర్డర్. ముఖ్యంగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఓపెనింగ్ జోడీ పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లను వణికించగలరు. వీరిద్దరితో పాటు వికెట్ కీపర్ బ్యాటర్లు ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ తోడవ్వడం జట్టుకు కొండంత అండ. ఈ నలుగురు బ్యాటర్ల టీ20 స్ట్రైక్ రేట్ 150 కంటే ఎక్కువగా ఉండటం విశేషం. ఏ ఒక్కరు క్రీజులో నిలదొక్కుకున్నా స్కోరు బోర్డు పరుగులు పెట్టడం ఖాయం. పవర్‌ప్లేలోనే మ్యాచ్ ఫలితాన్ని మార్చేయగల సత్తా ఈ బ్యాటింగ్ లైనప్‌కు ఉంది. గతేడాది సన్‌రైజర్స్ ఎదుర్కొన్న ప్రధాన సమస్య మిడిలార్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటింగ్. టాప్ ఆర్డర్ బ్యాటర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చినా, ఆ తర్వాత వచ్చే ఆటగాళ్లు తక్కువ పరుగులకే ఔట్ అవ్వడం వల్ల జట్టు భారీ స్కోర్లు సాధించలేకపోయింది. ఈ సమస్యను అధిగమించేందుకు ఈసారి లియామ్ లివింగ్‌స్టన్, జేక్ ఎడ్వర్డ్స్ వంటి ఆల్ రౌండర్లను జట్టులోకి తీసుకున్నారు. ముఖ్యంగా లివింగ్‌స్టన్ రాకతో మిడిలార్డర్‌లో నిలకడ రావడంతో పాటు, అవసరమైనప్పుడు భారీ సిక్సర్లు కొట్టే అవకాశం ఉంటుంది. జట్టు కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం సన్‌రైజర్స్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. అయితే అతను కేవలం ఒక మ్యాచ్‌కే దూరం కావచ్చనే టాక్ వస్తోంది. మొదట అతను లేకుంటే బౌలింగ్ విభాగంలో అనుభవం తగ్గినట్లవుతుంది. ప్రస్తుతం కమిన్స్ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టును నడిపించనున్నాడు. కమిన్స్ రెండో మ్యాచ్‌లో ఉంటాడా ఉండడా అనే విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. అయితే కమిన్స్ గాయం నుంచి కోలుకుని మళ్లీ పాత ఫామ్?ను చూపించాలి అంటే అంత సాధ్యం కాదు. ఇక మరోవైపు జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్‌పై పనిభారం పెరిగింది. డెత్ ఓవర్లలో పరుగులను నియంత్రించడం ఈ ఇద్దరు భారతీయ పేసర్లకు సవాల్‌గా మారింది. హైదరాబాద్ జట్టు బలహీనతల్లో స్పిన్ బౌలింగ్ ప్రధానమైనది. హర్ష్ దూబే, జీషన్ అన్సారీ వంటి యువ స్పిన్నర్లు జట్టులో ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో వారికి పెద్దగా అనుభవం లేదు. లియామ్ లివింగ్‌స్టన్ పార్ట్‌టైమ్ స్పిన్నర్‌గా సాయపడగలడు కానీ, కీలక సమయాల్లో వికెట్లు తీయగల స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకపోవడం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. ప్రత్యర్థి బ్యాటర్లు స్పిన్‌పై దాడి చేసే అవకాశం ఉన్నందున, ఈ యువ బౌలర్లు ఎలా రాణిస్తారనే దానిపైనే ఎస్‌ఆర్‌హెచ్ ప్లేఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉన్నాయి. మ్యాచ్‌ను అద్భుతంగా ముగించే సరైన ఫినిషర్ లేకపోవడం కూడా ఎస్‌ఆర్‌హెచ్‌కు మైనస్‌గా కనిపిస్తోంది. నితీశ్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ వంటి వారు ఉన్నప్పటికీ, వారు ఒత్తిడిలో ఎలా ఆడతారనేది చూడాలి. ముఖ్యంగా నితీశ్ కుమార్ ఫామ్?లో లేకపోవడం అతిపెద్ద మైనస్. అతను మునుపటిలాగా బాగా ఆడితేనే కీలకమైన మ్యాచ్?లలో పట్టు దొరుకుతుంది. అలాగే క్లాసెన్ లేదా లివింగ్‌స్టన్ చివరి వరకు ఉంటేనే జట్టుకు భారీ స్కోరు లభిస్తుంది. ఒకవేళ వీరు త్వరగా ఔట్ అయితే, మ్యాచ్‌ను ముగించే బాధ్యతను మోసే బాధ్యత నితీశ్ కుమార్ పైనే పడుతుంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, లియామ్ లివింగ్‌స్టన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్ (వస్తే), జయదేవ్ ఉనద్కత్, హర్షల్ పటేల్, జీషన్ అన్సారీ ఉండవచ్చు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా హర్ష్ దూబేను వాడే అవకాశం ఉంది. పేపర్ మీద బ్యాటింగ్ చాలా బలంగా కనిపిస్తున్నా, బౌలింగ్?లో మాత్రం కాస్త బలహీనంగా కనిపిస్తుంది.బ్యాటర్లు ఎంత పోరాడినా కీలక సమయాల్లో బౌలర్లు చేతులెత్తేస్తున్నారు. ముఖ్యంగా హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియంలో ఈ బౌలింగ్ యూనిట్ ఎంతవరకు రాణిస్తుందో చూడాలి. 2016 నాటి వైభవాన్ని మళ్లీ చూడాలంటే సన్‌రైజర్స్ ఈసారి బౌలింగ్ విషయంలో ఇంకా కష్టపడాలి. బ్యాటింగ్?పైనే ఆధారపడకుండా బౌలింగ్ విభాగం బాధ్యత తీసుకోవాలి. అలాగే అనుభవం లేని బౌలర్లు కీలక సమయాల్లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాలి.

# రాజస్థాన్ రాయల్స్ వాటా దక్కించుకున్న షేన్ వార్న్



రాజస్థాన్ రాయల్స్ విక్రయంతో ఆస్ట్రేలియా దిగ్గజం, దివంగత క్రికెటర్ షేన్ వార్న్ కుటుంబానికి భారీ జాక్?పాట్ తగిలింది. ఫ్రాంఛైజీ విక్రయించగా వచ్చిన మొత్తంలో వార్న్ ఫ్యామిలీకి 3 శాతం వాటా దక్కనుంది. దీంతో అతడి కుటుంబానికి రూ.400ం కోట్లు దక్కనున్నాయి. 2008 ఐపీఎల్ తొలి సీజన్?కుగానూ రాజస్థాన్? రాయల్స్ షేన్ వార్న్?ను దక్కించుకుంది. అతడు 2008-2011 మధ్య కాలంలో నాలుగు సీజన్లపాటు రాజస్థాన్?కు ఆడాడు. ఈ సమయంలో వార్న్ మొత్తం రూ.9.35 కోట్ల శాలరీ అందుకున్నాడు. అయితే శాలరీతోపాటు రాజస్థాన్?కు ఆడినన్ని రోజులు ఫ్రాంఛైజీ నుంచి ఏటా 0.75 శాతం వాటా దక్కించుకున్నాడు. అలా ఆర్ఆర్ తరఫున నాలుగు సీజన్లు ఆడిన వార్న్?కు మొత్తం 3 శాతం వాటా దక్కింది. గత 18ఏళ్లుగా వాటా అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజాగా రాజస్థాన్ ఫ్రాంఛైజీని విక్రయించారు. ఈ మొత్తం ఫ్రాంఛైజీని అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సోమానీకు చెందిన కన్సార్షియం రూ.15,300 కోట్ల ధరకు ఈ ఫ్రాంఛైజీని దక్కించుకుంది. దీంతో ఈ 3 శాతం వాటా విలువ కూడా అమాంతం పెరిగింది. అందులో సుమారు రూ.460 కోట్ల దాకా వార్న్ కుటుంబానికి అందుతాయని ప్రచారం సాగుతోంది. అయితే రాజస్థాన్ విక్రయం డీల్?కు బీసీసీఐ ఆమోదం తెలుపాల్సి ఉంది.ఐపీఎల్ టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్?గా వార్న్? పేరిట అరుదైన రికార్డు ఉంది. తొలి సీజన్ (2008)?లోనే రాజస్థాన్ రాయల్స్?కు కెప్టెన్?గా వ్యవహరించిన అతడు జట్టును ఛాంపియన్?గా నిలిపాడు. ఫైనల్?లో చెన్నై సూపర్? కింగ్స్?పై రాజస్థాన్ విజయం సాధించింది. ఆ సీజన్?లో అతడు 15 మ్యాచ్?ల్లో 19 వికెట్లతో రాణించాడు. ఆ తర్వాత మూడు సీజన్లపాటు ఐపీఎల్? ఆడాడు. 2011 తర్వాత ఐపీఎల్?కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఓవరాల్?గా వార్న్ ఐపీఎల్?లో 54 మ్యాచ్?ల్లో 57 వికెట్లు పడగొట్టాడు.వార్న్?కు ముగ్గురు పిల్లలున్నారు. ఒకవేళ రాజస్థాన్ నుంచి ఈ షేర్ దక్కితే అది తమ పిల్లలకు చేరే అవకాశం ఉంది. వార్న్ తన భార్య సిమోన్ కల్లహన్?కు 2005లో విడాకులు ఇచ్చాడు. దీంతో వాళ్ల 10ఏళ్ల వివాహ బంధానికి తెరపడింది. ఇక 52ఏళ్ల వయసులో వార్న్ 2022 మార్చి 04న గుండెపోటుతో మరణించాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999